మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకునే వరకు వదలం

**మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణ హెచ్చరిక**



సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షలో మాట్లాడుతున్న ఎంపి డీకే అరుణ, టీచర్స్ ప్రణిత, జమున

**గద్వాల, జనవరి 01 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు వదిలి పెట్టమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సి ఎం రేవంత్ రెడ్డికి హెచ్చరిక చేశారు. గద్వాలలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెకు ఎంపీ డీకే అరుణ బుధవారం సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరానికి వెళ్లి వారి డిమాండ్లు తెలుసుకుని ఎంపీ డీకే మద్దతు తెలిపారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అంతవరకు ఉద్యోగులకు అండగా ఉంటామని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునే ఉంటాం అని ఎంపి డీకే అరుణ అన్నారు. రేవంత్ సర్కారుకు డీకె అరుణ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవే అన్నారు. వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. గతంలో చాయ్ తాగినంత సేపట్లో పరిష్కరిస్తామన్నోళ్లు ఇప్పుడేం చేస్తున్నట్లు అని డీకే అరుణ ప్రశ్నించారు. సీఎం రేవంత్ చాయ్ ఒడుస్తలేదా అని సెటైర్లు వేశారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందించకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సర్వశిక్షా అభియాన్ ఉద్యోగ సంఘాలతో చర్చలకు పిలవాలన్నారు. సాధ్యమైనంత త్వరలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అంతవరకు బీజేపీ తరఫున ఉద్యోగులకు అండగ ఉంటామని పోరాడుతామని ప్రశ్నిస్తాం అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో జనవరి ఒకటిన కూడా ఇలా ధర్నాలు జరగడం సిగ్గుచేటన్నారు. ఎంపీ వెంట కౌన్సిలర్లు రామాంజనేయులు, మాజీ చైర్మన్ బండల పద్మావతి, కృష్ణం రాజు, తపస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నవోదయ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రెడ్డి, మహిళ టీచర్లు ప్రణిత, జమున, టీచర్లు గోపాల్, సమీ, అల్తాఫ్, బహద్దూర్, విజయ్, శ్రీదేవి, స్రవంతి తదితరులు ఉన్నారు.

# మన్యంకొండకు పోటెత్తిన భక్తులు

**జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు**



మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

**దేవరకద్ర,జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దావస్థానం బుధవారం జనసంద్రాన్ని తలపించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి కొన్ని వేల మంది భక్తులు స్వామి వారి దర్శనానికి అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం కోనేరులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని స్వామివారిని వివిధరకరకాల పూలతోపాటు ఆబరణాలతో సర్వాంగ సుందరంగా అలంకించారు.అలాగే దిగువకొండ వద్దనున్న శ్రీ అలివేలుమంగతాయారు,శ్రీ నరసింహ్మస్వామి దావాలయాలలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు.భక్తుల రాక సందర్బంగా దేవాలయాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.ఆయాదేవాలయాలలో భక్తులు తయయోగక్షేమాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రాక సందర్బంగా ఆయా దేవాలయాలో భక్తులతో కిటకిలటాడాయి.ఈ సందర్బంగా ఆయా దేవాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్య వేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ఆలయ భూములను పరిరక్షిస్తాం

**ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల జనవరి 1 ప్రభాతవార్త:** అన్యాక్రాంతమైన మామిళ్ళపల్లి లక్ష్మినరసింహ స్వామి దేవాలయ భూములను పరిరక్షిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల నరసింహారావును నియమించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో ఆలయాలు నిర్లక్ష్యానికి గురై ధూప దీప నైవేద్యాలకు నోచుకోలేదన్నారు. ఆలయంలోని స్వామి వారికి ధూప దీప నైవేద్యాల కోసం ఉత్సవాల కోసం సుమారు 280 ఎకరాల భూమిని కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఆలయ భూములను పలువురికి పట్టాలు చేసినట్లు ఆయన దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా తెలకపల్లిలో ఆలయానికి చెందిన కొంత భూమి అన్యాక్రాంతమైనట్లు ఆయన వివరించారు. అన్యాక్రాంతమైన ఆలయానికి సంబంధించిన భూములను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ నెల 9వ తేదీన ఆలయ కమిటీ చైర్మన్ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజ నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవి సహాయ సహకారాలతో ఈ ప్రాంత ఆలయాల అభివృద్ధికి ముఖ్యంగా అత్యంత ప్రాచీనమైన లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు,ఎమ్మెల్యేలు



ముఖ్యమంత్రితో మంత్రులు,ఎమ్మెల్యేలు

**దేవరకద్ర,జనవరి01 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన నివాసంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆయా జిల్లాలో మంత్రులు,ఎమ్మెల్యేలు,కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూపులు..





- గత ప్రభుత్వం సర్వే పేరుతో మొండి చెయ్యి
- రేవంత్ సర్కార్‌లో నైన పేదలకు ఇళ్లు దక్కేనా
- ప్రస్తుత సర్వేపై ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు
- ఒక్కో అధికారికి 500 ఇండ్ల చొప్పున సర్వే
- ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 1,42,075 దరఖాస్తులు
- ఇందిరమ్మ కమిటీల ఆమోదంతో ఇళ్ల మంజూరు



జిల్లా వ్యాప్తంగా 79.15 ఇండ్ల సర్వే పూర్తి.. వనపర్తి జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఈనెల 31వ తేదీ వరకు 79.15 శాతం సర్వే పూర్తయింది. మరో ఐదు రోజులు సర్వేకు గడువు పొడిగించారు. ఈ తేదీల్లోగా 100 ఇండ్ల సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం .
*(హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ విటోబా)*

**వనపర్తి ప్రతినిధి జనవరి 1 ప్రభాత వార్త :** ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్నో ఏండ్లుగా నిరుపేద కుటుంబాలు ఎదురుచూస్తూనే ఉన్నారు.. ఇప్పుడున్న ప్రభుత్వం అర్హుల ఎంపిక కోసం అధికారుల సర్వే ముమ్మరం చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హత గల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు చర్యలు చేపట్టింది. గత బీఆర్ఎస్ సర్కార్ సైతం లబ్ధిదారులకు పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఇదే తరహాలో సమగ్ర కుటుంబ పేరుతో సర్వే చేసి మొండి చెయ్యి చూపిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత సర్వే పై ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వనపర్తి జిల్లాలో 14 మండలాలు, 255 గ్రామ పంచాయతీల్లో గత డిసెంబర్‌లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్ర మంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,42,075 దరఖాస్తులు వచ్చాయి. సర్వే అనంతరం ఇందిరమ్మ కమిటీల ఆమోదంతో లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేయనున్నారు. ప్రతి కుటుంబానికి సొంతిల్లు అనేది ఓ కల. పేద,మధ్య తరగతి ప్రజలకు సొంతింటి నిర్మాణం ప్రస్తుత పరిస్థితులో తలకు మించిన భారమైంది.దీంతో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వసాయం కోసం ఎదురు చూస్తున్న వారు లక్షల సంఖ్యలో ఉన్నారు.అలాంటి పేద,మధ్యతరగతి ప్రజల కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అర్హత గల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు చర్యలు చేప ట్టింది. ఇం దులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అధికారులు సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలో సుమారు 20కి పైగా ప్రశ్నలతో లబ్ధిదారుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కాగా గత బీఆర్ఎస్ సర్కార్ సైతం లబ్ధిదారులకు పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఇదే తరహాలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేసి మొండి చెయ్యి చేయించడంతో ప్రస్తు తం సర్వే పైనే లబ్ధిదారుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అధికారులు లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాలను నమో దు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్, రేషన్ కార్డు నెంబర్ తో పాటు గతంలో ప్రభుత్వం నుంచి ఇల్లు పొందారా లేదా ఇంటి నిర్మాణానికి సొంత స్థలం ఉందా తదితర వివరాలతో పాటు ఇంటి ఎదుట లబ్ధిదారుడి ఫోటో, ఇంటి పైకప్పు, ఇంటిలోపల గదుల ఫోటోలు ఇలా మూడు రకాలుగా తీసి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ఒక్కో అధికారికి 500 చొప్పున ఇళ్లను కేటాయించి సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1,42,075 లక్షల దరఖాస్తులు వనపర్తి జిల్లాలో 14 మండలాలు, 255 గ్రామ పంచాయతీల్లో గత డిసెంబర్ లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,42,075 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులతో లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా సర్వే చేస్తున్నారు. సర్వే అనంతరం ఇందిరమ్మ కమిటీల ఆమోదంతో లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేయనున్నారు. భారీగా వచ్చిన దరఖాస్తుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో నియోజక వర్గానికి 3500 చొప్పున ఇళ్లను మంజూరు చేసే ఆలోచన ఉన్నట్లు సమాచారం 5 రోజుల గడువు పెంపు వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా డిసెంబర్ 31వ తేదీ తో ముగియనుండగా మరొక ఐదు రోజులు ఈనెల 5 వ తేదీ వరకు గడువు పెంచారు. 1 వ తేదీని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఇళ్ల సర్వే కొనసాగిస్తున్నారు.



వీపనగండ్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

**రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీని ప్రారంభించిన ఆర్టీఓ**
**ప్రతి వాహనదారుడు తలకి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలి**
**మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దు**
**వనపర్తి జిల్లా రవాణాశాఖ అధికారిని మానస**



వాహన చోదకులకు గులాబీ పువ్వునందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీఓ

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 01 ప్రభాతవార్త :** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని మానస పేర్కొన్నారు. బుధవారం వనపర్తి జిల్లా రవాణా శాఖ కార్యాలయము నందు బుధవారం రోజు రోడ్డు భద్రతా వారోత్స వాలలో భాగంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మానస అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి మానస ముందుగా వాహనదారులకు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం రవాణాశాఖ కార్యాలయం ముందు రోడ్డు భద్రత అవగాహన ప్రదర్శనను డిటిఓ మానస, ఏఓ సాబేర భాను, ఏఎంవిఐ సైదుల్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో కరపత్రాలను వాహనదారులకు పంపిణీ చేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మానస మాట్లాడుతూ, రోడ్డు భద్రతా వారోత్స వాల సందర్భంగా టు వీలర్, ఆటోరిక్షా,ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ సంవత్సరం జనవరి 1 నుండి జనవరి 31 వరకు రోడ్డు భద్రత వారోత్స వాలు జరుగుతాయాన్నారు, వనపర్తి జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అతివేగం,మద్యం తాగి వాహనాలు నడపడం,సీటు బెల్టు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ద్వారా తదితర పరిణామాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ వాహన నడిపే డ్రైవర్లకు గులాబి పువ్వును అందించారు. వనపర్తి జిల్లా నాగవరం సమీపంలో గత పది నెలల క్రితం ప్రమాదానికి గురై ముగ్గురు మృతి చెందారన్నారని గుర్తు చేశారు.ఈ రోడ్డు ప్రమాదాలకు అతివేగం, నైపుణ్యం లేని డ్రైవింగ్ కారణమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల తలకు గాయమై చాలా మంది చనిపోతున్నారని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు.హెల్మెట్ వినియోగం, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఈ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో, ఏఎంవిఐ సైదుల్, ఆర్టీఓ స్టాఫ్స్ డీపీఏలు సుజీవన్ రెడ్డి,నరేష్ కుమార్, హోంగార్డ్స్, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# చింతరేవుల అంజన్న సేవలో ఎంపీ డీకె.అరుణ



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి1 ప్రభాతవార్త:** గద్వాలజిల్లాలో మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణ బుధవారం పర్యటించారు. ధరూర్ (మం) చింతరేవులలో ఎంపీ డీకె.అరుణ పర్యటించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదల ప్రకారం ఎంపీ దీరీ.అరుణకు ప్రధాన అర్చకులు సాదర స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండేలా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు,ఉద్యోగులు

**మహబూబ్‌నగర్, జనవరి 1 ప్రభాత వార్త:** నూతన సంవత్సరం 2025 సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అర్.డి. ఓ నవీన్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె కృష్ణ,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దాయ్, సంపత్,జిల్లా సహకార అధికారి శంకరా చారి, డి.పి.అర్. ఓ శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి బాల మణి,జిల్లా మత్స్య శాఖ అధికారి రాధ,భూగర్భ జలవనరుల శాఖ అధికారి రమాదేవి,ఎల్.డి.ఎం భాస్కర్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు, టి.జి. ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్,జిల్లా ట్రెజరర్ టైటస్ పాల్ ,కలెక్టరేట్ ఏ.ఆర్ శంకర్, టి.యన్.జి. ఓ నాయకులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పి



**వనపర్త క్రైమ్ జనవరి 01 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు జనవరి 1వ తేది నుండి 31 వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పురాతన చారిత్రాత్మక ప్రదేశాలు రాష్ట్ర ప్రజల సంపద



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ జనవరి 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలు, కొత్త ప్రదేశాలు చూడడానికి ఆసక్తి కనబరచాలని పర్యాటక ప్రాంతాల సందర్శనను కార్యరూపంలో పెట్టాలని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయ నమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చారిత్రక ప్రాంతాలు, నదులు, జలాశయాలు, అందమైన అడవులు, వందల ఏలనాటి చారిత్రాత్మక శిల్పాలు, కట్టడాలు తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో పరిరక్షించబడుతున్నాయని పలు ప్రాంతాలలో ఉన్న దర్శనీయ ప్రదేశాలను ప్రజలు సందర్శించి కొత్త, కొత్త విషయాలు, ప్రాంతాలపైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పురాతన చారిత్రాత్మక ప్రదేశాలు రాష్ట్ర ప్రజల సంపదగా భావించి సందర్శించి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. ఇప్పటికే విదేశీయులు సైతం తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పలు ప్రాంతాలను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుస్తున్నారని, పర్యాటక ప్రాంతాలను అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించడం జరుగుతుందని నూతన సంవత్సరంలో కొత్త విషయాలు తెలుసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉప్పునుంతల, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన పోలమోని బొందయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తరవీందర్‌రావు పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం, 50కేజిల బియ్యం అందజేశారు. అదే విధంగా మొహరం కమిటీ ఆధ్వర్యంలో రూ.6వేల 500లు ఆర్థిక సహాయం చేశారు. పరామర్శించిన వారిలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావుతో పాటు జావీద్, చిల్కే స్వరం, శ్రీను, మాడుగుల అనిల్, వంగ సాయి కృష్ణ గౌడ్, తోళ్ళ మధు యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తోడళ్ళ గెలువయ్య, స్కైలాబ్, వంగ సాయిబాబు, ఉల్పర నరేందర్ తదితరులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న మండల నాయకులు

## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

**ఆత్మకూరు జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయి బాబా మందిరంలోని సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక అలంకరణ నిర్వహించడంతో భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా గత నెలలో పట్టణంలోని అయ్యప్ప కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కొత్త సంవత్సరంలో కొత్త దేవాలయంలో ప్రతిష్టించబడిన అయ్యప్పస్వామి విగ్రహానికి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని దేవాల యాలకు భక్తులు అధిక సంఖ్యలో తల్లి రావడంతో ఆత్మకూరు ఎస్సై నరేందర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ నిర్వహణ

### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మక్తల్ పట్టణం

**మక్తల్ టౌన్, జనవరి 1 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 42 వ అయ్యప్పస్వామి మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, బి కే ఆర్ ఫౌండర్ అధినేత జి. బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. మహాపూజ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ, గురు స్వాములు ఎమ్మెల్యే, నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, కట్ట సురేష్ గడ్డంపల్లి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మక్తల్ పట్టణ వాసులు మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు



పడిపూజలో అయ్యప్ప స్వాములు

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**చిన్న చింతకుంట, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామంలో ఆకలి బువ్వ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజేందర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని, నిరుపేదలకు ఒక పూట భోజనాన్ని అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ నూతన సంవత్సరంలో నిరుపేదలకు రెండు పూటలా భోజనం అందించేలా దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం పేద మహిళ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చిన్నారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బోరింగ్ శ్రీనివాస్, దావీదు, ఉందకోడు శ్రీనివాస్ ,దేవేందర్, ఆత్మకూరు దేవదానం,జెల్లా సాయిలు, వెంకటేష్, సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం!

### బిజెపి రాష్ట్ర నాయకులు చిన్న మల్లయ్య

**చిన్నంబావి, జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని విశ్వసిస్తారని, గ్రామీణ స్థాయిలో ప్రజల మన్ననలు బిజెపి పార్టీకి మెండుగా ఉన్నాయని బిజెపి రాష్ట్ర నాయకులు చిన్న మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన కొనసాగడం లేదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ కాకుండా ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ బీసీలకు పెద్దపీట వేసే అవకాశం ఉందని అందులో భాగంగా గ్రామస్థాయిలో బిజెపి బలపడడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి నాయకులు బొగ్గు కురుమయ్య, సంపత్ కుమార్, సురేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పేద వృద్ధులకు చీరల పంపిణీ


**చిన్న చింతకుంట,జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో బుధవారం క్రిస్టియన్ కాలనీలో నిరుపేద వృద్ధులకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనసంవత్సర సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు ఎస్ శేఖర్ ఆధ్వర్యంలో మహిళ వృద్ధులకు చీరలు పంపిణీ చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడడం మర్చిపోలేని సంఘటనని ఆయన అభినందించారు. సామాజిక సేవలో యువత ముందుండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి జి పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజీర్ బాబు, గంజి బాలరాజ్,డి. వెంకటన్న, ఎర్రన్న, గుండన్న తదితరులు పాల్గొన్నారు.



పేద వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చి నమాజీ మంత్రి

**వనపర్తి క్రైమ్ జనవరి 1 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం 18 వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొర్ల బాలయ్య మాతృమూర్తి చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్థవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు దహన సంస్కారాలకు తన వంతుగా కొంత డబ్బును సహాయం చేశారు. తల్లిని కోల్పోయిన గొర్ల బాలయ్య కుటుంబాన్ని ఓదారుస్తూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పలుస రమేష్ గౌడ్, గ్రంథాలయం సంస్థ మాజీ డైరెక్టర్ గంధం బాల పేరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ డి దానెలు, టిఆర్ఎస్ పార్టీ యువత ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యవంశం మునికుమార్ ,పసుపుల చంద్రయ్య కాలనీ వాసులు ఉన్నారు.



మృతురాలి కుటుంబాన్ని ఓదార్చుతున్న మాజీమంత్రి

# ఆనందగిరిపై మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

### నేత్రపర్వంగా అయ్యప్ప మహా పడిపూజ

**బిజినేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:** ఆనందగిరి పై వెలసిన అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్ప నామస్మరణతో ఓలలాడింది. బిజినేపల్లి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ స్వామి శరణు ఘోషతో మార్మోగింది. స్వామి 18 మెట్లు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. గురుస్వామి రఘుపతి శర్మ ఆధ్వర్యంలో స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక మహా పడిపూజ చేశారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో మహా పడిపూజలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా ఆడి పాడారు.పూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆనందగిరి కొండపై ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కలశాలతో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి నేత్రపర్వంగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు.గురుస్వామి రఘుపతి శర్మ మాట్లాడుతూ ప్రతి గ్రామం అయ్యప్ప శరణు ఘోషతో ధర్మరాజ్యం కావాలని ఆకాంక్షించారు. అయ్యప్ప అనే పేరులో కులం, మతం, ప్రాంతం, వర్ణన, వర్గం లేదని అన్నారు. శబరిమల సన్ని ధానంలో ఉండే 18 మెట్లకు విశేష ప్రాధాన్యత ఉందని దుష్ట శక్తులను సంహ రించడానికి అయ్యప్ప స్వామి ఉపయోగించిన 18 ఆయుధాలుగా వీటిని పేర్కొన్నారు. స్వామి సన్నిధానంలో విగ్రహరూపం దాల్చకముందు ఆ ఆయుధాలను ఒక్కో మెట్టు వద్ద ఉంచారని చెప్పారు. స్వామి ఆలయానికి చేరుకోవాలంటే 18 కొండలను కూడా దాటాలని, ఆ 18 కొండలను ఈ 18 మెట్లు సూచిస్తాయని వివరించారు. అయ్యప్ప సన్నిధిలోని 18 మెట్లకు సంబంధం ఉందని పురాణాలు చెబుతున్నాయని, ఈ18మెట్లను ఎవరైతే దాటుకుంటూ వెళ్తారో వారికి పుణ్యదర్శనం లభిస్తుందని వివరించారు. అయ్యప్పస్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని చెప్పారు. మహా పడిపూజ ,పదునెట్టడంబడి మహోత్సవంలో కనకాభిషేకం దక్కించుకున్న మాజీ ఎంపిటిసి శీర్ణం బాలస్వామి, తుమ్మల వెంకటయ్య లకు రఘుపతి శర్మ గురు స్వామి ఆశీర్వచనాలు ఇచ్చి కనకాభిషేకం అందించారు. మహా పడిపూజ కార్యక్రమంలో ధర్మారెడ్డి గుబ్బ ప్రవీణ్ అన్న ప్రసాదాన్ని అందించారు. మహా పడిపూజ మహోత్సవంలో ఆయా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.



మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు



అయ్యప్ప మహా పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

## స్నేహా చికెన్ వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

**కలుషిత నీరు తాగి క్యాన్సర్ బారిన పడుతున్న ప్రజలు**

**కంపెనీ నుంచి వస్తున్న**

**కంపుతో ఊపిరి తీసుకోలేక శ్వాసకోశ సమస్యలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాట**

**మాడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి**

**బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి క్రైమ్ జనవరి 1 ప్రభాతవార్త :** అధికారుల అండదండలు ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ చికెన్ పరిశ్రమ యాజమాన్యం రెచ్చిపోతుందని,స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్పందించి చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండు చేశారు. బుధవారం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామ చెరువు సమీపంలో స్నేహ చికెన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను వారి ఇష్టారాజ్యంగా కాలువలలో వదులుతున్నారని మండిపడ్డారు. స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి బలీదుపల్లి, పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు.రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్,ఇతర రోగాలబారిన పడుతున్నారన్నారు. పెద్దమునగల్ చేడ్,బలీదుపల్లి శివారు మధ్యలో జహంగీర్ పీర్ దర్గా దగ్గర నెమలులు,జింకలు ఎక్కువగా ఉంటాయని, ఈ కలుషిత నీరు తాగివాటితో పాటు పశువులు,గొర్రెలు కూడా చనిపోతున్నాయన్నారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పరిశ్రమను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు వెంకటన్న గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రమేష్ సాగర్, మల్లేష్ యాదవ్, మ్యాదరి రాజు, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.



స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలోకి వెళ్లడాన్ని పరిశీలిస్తున్న రాచాల

## మామిళ్ళపల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఉప్పునుంతల, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం పాటు పడుతామని, ఆలయ కళ్యాణ మండపం పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆలయంలో జరగబోయే ఉత్సవాలపై ఆరా తీశారు. ఆలయం దినదినాభివృద్ధి చెందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో చర్చించి నివేదిక అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, వేముల నర్సింహారావు, మాజీ వైస్ ఎంపిపి కాల్వ గోవర్ధన్ రెడ్డి, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కపిలవాయి శేఖర్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి,శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్య గౌడ్,సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు),ఐఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మేకల రామచంద్రయ్య, మోహన్ గౌడ్, రతన్ సింగ్,కటకం రఘురాం, అచ్చంపేట గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## ఘనంగా 207వ బీమా కోరేగావ్ విజయ్ దివాస్

**మక్తల్‌టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ..500 మంది దళిత మహావీరుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన 207వ బీమా కోరేగావ్ విజయ్ దివాస్..కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో బీసీ గణనను చేపట్టకుండా బహుజనులైన బీసీలను మోసం చేస్తున్న మనువాద కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మహావీరులను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలన్నారు. మొన్నటికి మొన్న హైదరాబాద్‌లో బుక్ ఫేర్ ఫెస్టివల్ లో అభ్యుదయవాది అయిన వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగోపాల్‌పై జరిగిన దాడి గాని, తుక్కుగూడ హైస్కూల్లో దళిత ప్రధాన ఉపాధ్యాయుడిపై భక్తి ముసుగులో అయ్యప్ప స్వాములు చేసిన దాడి మనువాద నీచ సంస్కృతికి నిదర్శనం అని ఇలాంటివాటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,టీవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్యచంద్ర,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు,సలహాదారులు పోలప్ప,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్గల్ నగేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



బీమా కోరెగావ్ విజయ్ దివస్ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న

**అమరచింత జనవరి 1 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఈనెల 2న మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు అందిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని అలాగే విద్యుత్ పాత బకాయిలను రద్దుచేసి 200 యూనిట్లు ఉచిత విద్యు త్తును అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు 500 కే సిలిండర్ లబ్ధిదారులకు ఇస్తామని ప్రభు త్వం చెప్పిన అమరచింత పట్టణంలో ఆధార్ కార్డు లింకు పేరుతో లబ్ధిదారులకు సబ్సిడీ పొందడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2న అమరచింత మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ప్రజలు భారీగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రామ్ చందర్ ,జి భక్తి బుచ్చమ్మ ,రామేశ్వరమ్మ ,రాణి తదితరులు ఉన్నారు.




మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కరపత్రం విడుదల

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### మాజీ మార్కెట్ చైర్మన్ పి.నరసింహ గౌడ్

**మక్తల్, జనవరి 1 ప్రభాతవార్త :** హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ అన్నారు. మక్తల్ పట్టణంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ సందర్భంగా నిర్వహించిన కనకాభిషేకం డబ్బులను రూ.501600లకు ఆయన దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గురు స్వాములు అశోక్ గౌడ్, టి అనిల్, గణేషు, రవికుమార్, నీలగౌడ్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



చైర్మన్ నరసింహగౌడ్‌ను సన్మానిస్తున్న స్వాములు

## మామిళ్ళపల్లి నూతన ఆలయ పాలకవర్గం

**ఉప్పునుంతల, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వులు వెల్లడించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా వేముల నరసింహారావుతో పాటు పాలకమండలి సభ్యులు బుదుగం శ్రీనివాసులు, ఎ.స్వరూప, చలమల గణేష్ గౌడ్, చవ్వ కృష్ణయ్య, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, మొల్గర వేణుగోపాల్ రావులను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వులు వెల్లడించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఉప్పునుంతల, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం 2025 వేడుకలు బుధవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వేకువజామున లేచి వారి ఇళ్ళ ముందు వివిధ రంగులతో అందంగా తీర్చి దిద్దిన ముగ్గులలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో పాటు వివిధ రంగాల్లో మహిళలు ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఆధ్యాపకుల సంఘం జిల్లా ఇంచార్జీగా సాంబశివుడు



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**ధన్వాడ, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణ బీసీ అధ్యాపకులు సంఘం అసోసియేషన్ నారయణపేట జిల్లా ఇంచార్జీగా సాంబశివుడు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చలర్గా సాంబశివుడు విధులు నిర్వహిస్తున్నాడు. హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో లెక్చలర్ కమీటిని ఎన్నుకున్నారు. అధ్యాపకులు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కృష్ణయ్య సాంబశివుడికి నియమక ఉత్తర్యులు అందించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు గాను సాంబశివుడు రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## శబరిమలైకి అయ్యప్ప స్వాములు



శబరిమల బయలుదేరిన స్వాములు

**మద్దూర్ జనవరి 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రం నుంచి అయ్యప్ప స్వాములు కేరళ శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి బుధవారం రోజు బయలుదేరి వెళ్ళినారు గత 41 రోజుల నుంచి అయ్యప్ప దీక్ష తీసుకొని స్వామికి ప్రతిరోజు పూజలు చేసి వారి దీక్ష పూర్తి చేసుకుని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు విష్ణు, గణపతి శ్రీనివాస్ గణపతి చంద్రమోహన్ సాక్షి అంజయ్య స్వామి తదితరులు బయలుదేరి వెళ్లారు.

## శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తుల రాక



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్నచింతకుంట, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు భారీగా తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా జీవించాలని స్వామివారిని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని ప్రధాన ఆల యాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.నూతన సంవత్సరంలో అన్ని శుభాలే కలగాలని భక్తులు భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

■ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఎంవిఐ అధికారి వాసుదేవరావు



వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ అధికారి

**పెబ్బేరు జనవరి1 ప్రభాతవార్త:** భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఎంవిఐ అధికారి వాసుదేవరావు అన్నారు. భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలో తుఫాన్ అసోసియేషన్ వారికి బుధవారం నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు వారు పాల్గొని మాట్లాడారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఎదురు చూస్తుంటారన్నారు. విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు ప్రమాదాల్లో పెద్ద దిక్కున కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తమ పరిధిలోని రహదారులపై వాహనదారులతో మాట్లాడారు. రోడ్డు భద్రత నియమలపై పెబ్బేరు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వారికి ఆదేశించారు.

## ప్రధానోపాధ్యాయుడుపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి




నిరసన తెలియజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**నారాయణపేట టౌన్, జనవరి1 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసి అవమాన పర్చిన మతోన్మాదులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఏఐఏడబ్ల్యూ, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలోబుధవారం నిరసనకార్యక్రమం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, పెంటప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు పవన్, ఏవిపీఎస్ నాయకులు మల్లేష్, మున్సిపల్ యూనియన్ నాయకులుసాయిలు, బుగ్గప్ప పాల్గొన్నారు.

## రైతుల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న రైతులు

**ధన్వాడ, జనవరి1 ప్రభాతవార్త:** పొలాలకు వెళ్ళే కాల్వలను మరమ్మత్తులు చేయాలని అధికారులకు చెప్పారు. పట్టించుకో లేదు నాయకులకు చెప్పారు పట్టించుకోలేదు. కనీసం ఉపాధి హామీలోనైన పొలాలకు నీళ్లు పోయే కాల్వలను మరమ్మత్తులు చేయాలని విన్నవించారు. అయినా ఎవ్వరు స్పందించకపోవడంతో చేసేది లేక రైతులే శ్రమదానం చేసుకున్నారు. ధన్వాడ పెద్ద చెరువు కింద ఉన్న ఆయకట్టుకు నీళ్లు పోవడానికి కాల్యలు సరిగ్గ లేవు ముళ్ల పొదలతో నిండిపోయాయి, కాల్వలు ముసుకుపోయాయి. దీంతో చెరువు నుంచి వచ్చే నీళ్లు సరిగ్గ పోవడం లేదు. అందరికి చెప్పి అలసిపోయిన రైతులు గత రెండు రోజుల నుంచి శ్రమదానం చేసుకున్నారు. బుధవారం చెరువు కింద ఉన్న ఆయకట్టు దారులు రైతులందరూ శ్రమదానంతో కాల్వలను మరమ్మత్తులు చేసుకున్నారు. రైతు రైతుసంఘం నాయకులు ముసిరి గారి నర్సింలుతో పాటుగా పలువురు రైతులు శ్రమదానంలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్వాములు

**నారాయణపేట టౌన్, జనవరి1 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలో బుధవారం కాకర్ల సురేష్ కుమార్ వెల్ఫేర్ ట్రస్ట్, అఖిల భారత అయ్యప్ప సేవాసమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య రూపొందించబడిన 2025 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం శబరి పీఠం సన్నిధానంలో అయ్యప్ప స్వాముల మధ్యన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలధారణ గురుస్వామి అప్పి మాట్లాడుతు గత 10 సంవత్సరాలుగా తన కుమారుని జ్ఞాపకార్థం కాకర్ల భీమయ్య క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నారు అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ పట్ల పరుగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెంగిటి వెంకటేష్, బొంబాయి బాలాజీ, కన్నయ్య, శంకర్‌రెడ్డి, బాబు, కిషోర్‌గౌడ్, బట్టి తిప్పన్న, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ఇటిక్యాల, జనవరి 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డా. కురువ విజయ్‌కుమార్ కలిసి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు

-మానవతా దృక్పథంతో పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



మృతి చెందిన చెట్ల కాశన్న, అనాథలుగా మిగిలిపోయిన పిల్లలు

**వెల్దండ, జనవరి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో తల్లిదండ్రు లను కోల్పోయి నలుగురు పిల్లలు అనాథలయ్యారు. మంగళవారం చెట్లకాశన్న అనారోగ్యంతో మృతి చెందారు. చెట్ల కాశన్నకు ఇద్దరు భార్యలు, వారు కూడా అనారోగ్యంతో గతంలో మృతి చెందారు. ముగ్గురు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నారు. తల్లి తండ్రులు మృతి చెంద డంతో నలుగురు పిల్లలు అనాథల య్యారు. మానవతా దృక్పథంతో నలుగురు పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## న్యూ ఇయర్ వేళ ఆలయాలకు ప్రత్యేక శోభ

◆ ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

**బిజినేపల్లి, జనవరి1 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఆలయం ముందు నూతన సంవత్సర శోభ కనిపించింది. వచ్చిన భక్తులందరూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి ఆలయాలకు వచ్చారు. వట్టెం బిజినేపల్లి పాలెం ఆలయాలకు నూతన సంవత్సర వేడకలతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. అన్ని ఆలయాలుభక్తులతో కిటకిటలాడాయి. ఆంగ్ల నూతన సంవత్సరంలో దేవుడి ఆశీస్సులు ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని ఆకాంక్షించారు. కిటకిటలాడిన భక్తులతో ఆలయ కమిటీలు ప్రత్యేక క్యూలైన్‌ల ద్వారా దర్శనాలు కల్పించారు.

**దేవరకద్ర, జనవరి1 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల్లో మంగళవారం రాత్రి నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున కేక్‌లు కట్ చేసి వేడుకలను జరుపుకొన్నారు. అలాగే తయ యోగక్షేమాల కోసం ఆయా గ్రామాలలోని ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్‌ల కొనుగోలుకోసం ఆయా గ్రామాలలో ప్రజలు చాలా ఆసక్తి కనబరిచారు. కేక్ స్టాల్‌లను ఏర్పాటు చేశారు.



క్యూలైన్లో నిల్చున్న భక్తులు

**మద్దూర్, జనవరి 1 ప్రభాతవార్త:** మద్దూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం రోజు రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు చిన్నపిల్లలు పెద్ద మనుషులు అంగరంగ వైభవంగా మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు కేకులు కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

## చదువుతోపాటు క్రీడల్లోను యువత రాణించాలి

◆ పివైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాశీనాథ్



క్రీడాకారులతో పివైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాశీనాథ్

**నారాయణపేట టౌన్, జనవరి1 ప్రభాతవార్త:** చదువుతోపాటు యువత క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని పి వైఎల్‌రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాశీనాథ్ అన్నారు. బుధవారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పీవైఎల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.



ఆటలను పివైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశీనాథ్, కోటకొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను రాణించాలన్నారు. గ్రామస్థాయి క్రీడలకు పరిమితం కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలన్నారు. అప్పుడే గ్రామానికి మండలానికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. లక్ష్య సాధనతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చన్నారు. క్రీడలవలన మానసిక విలాసంతోబాటు శరీరం దృఢత్వంగా ఉంటుందన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచిభవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, గౌస్, వెంకటేష్, చెన్నారెడ్డి, నారాయణ, అప్పి రెడ్డిపల్లి నరసింహ, వెంకటప్ప, నరసింహ, అంజి, సాయి కుమార్, ఎ.రాములు, ఇస్మాయిల్, ఎండీ.మోలాలి, హన్మంతు, బి.రవి, దామోదర్‌రఫీ, జమాల్, క్రీడాకారులు, యువకులు ఉన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలి

◆ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

◆ వైబిఆర్ యువసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నివాసంలో బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యెన్నం భూపతిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వై.బీ.ఆర్. యువసేన మండల అధ్యక్షులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్యకర్తలు అభిమానుల మధ్య గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైబిఆర్ యువసేన ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లను ఆవిష్కరించడంఎంతో అభినందనీయమని, ముమ్ముందు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలని అన్నారు కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంజీవ్ కుమార్ యాదవ్, నాయకులు తాటికొండ కృష్ణారెడ్డి, క్యాసారపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్, రషీద్, ఎర్రశీను ముదిరాజు, పుల్లయ్య, రంగయ్య, శ్రీశైలం, కృపానందం, రామాచారి, మదన్‌గౌడ్, నాగరాజు, యువసేన ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, బద్రి, శ్రీను, శివకుమార్, కలీం, తిరుపతి, రఘుగౌడు, సమీర్‌బాబా, యాదగిరి, శ్రీశైలంతో పాటు తదితరులు ఉన్నారు.

## సిఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు




సీఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ,పలువురు జిల్లా నాయకులు

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని సీఎం నివాసంలో కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ఇటిక్యాల, జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆయన తనయుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, అలాగే జిల్లాకు చెందిన ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఊర్కొండ, జనవరి 1 ప్రభాతవార్త:** ఊర్కొండపేట శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ దర్శించుకొని దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వదించి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి కృప మన జిల్లా వాసులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూజిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లాప్రచార కార్యదర్శిమిర్యాలరాజయ్యతోపాటు పలువురు ఉన్నారు.

## ఆలయ శిఖర నిర్మాణానికి విరాళం

**ధన్వాడ జనవరి 1 ప్రభాతవార్త:** ధన్వాడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖర నిర్మాణమునకు రూ.2 లక్షల విరాళం ధన్వాడ అయ్యప్ప సేవ సమితి ప్రకటించింది. రూ.2 లక్షల నగదును ఆలయ కమిటీ సభ్యులు, శిఖర నిర్మాణ బాధ్యులు జుట్ల సత్యనారాయణ గౌడ్, బోయ బాలకిష్టయ్య టీచర్ గారికి అందజేయడం జరిగింది. ధన్వాడఅయ్యప్ప సేవాసమితికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## విజేతలకు బహుమతులు ప్రదానం

**నారాయణపేట టౌన్, జనవరి1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా దామరగిద్ద మండలం దేశాయిపల్లి గ్రామంలో బుధవారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రామస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పది జట్లు పాల్గొనగా ఫైనల్ లో జాదరావుపల్లి, అచ్చంపల్లి పోటీ పడగా మొదటి బహుమతి జాదరావుపల్లి కైవసం చేసుకోగా, రెండవ బహుమతి అచ్చంపల్లికి దక్కింది. క్రీడలు పిఈటి వెంకటప్ప ఆధ్వర్యంలో కొనసాగాయి. అంతకుముందు పలువురు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రీడారంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు హన్మంతు, చెన్నప్ప, మొనప్ప, రామాంజనేయులు, రాజేష్ గోవిందు, గోవర్ధన్, బసంత్ రెడ్డి, రాజు, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

**ఊర్కొండ, జనవరి 1 ప్రభాత వార్త:** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఊర్కొండ మండల శివారులో కల్వకుర్తి–జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వీర బాబు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి చలితో తీవ్రత తట్టుకోలేక మృతి చెంది ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. బుధవారం తెల్లవారు జామున వాహనదారులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించి చల్లటిచలితో పాటు నీరసంగా ఉండటంతోనే మృతి చెందాడని వైద్యులు పేర్కొన్నారని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్ట్ గదిలో భద్రపరిచామని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు ఊర్కొండ పోలీసులు 8712657754/ 7997847192 నెంబర్లకు సంప్రదించాలని ఎస్సై వీరబాబు తెలిపారు.

## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



పాడే మోస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, జనవరి 1 ప్రభాత వార్త:** వెల్దండ మండల పరిధిలోని రావిచెట్టుభావి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కిమ్యానాయక్ అనారోగ్యంతోమృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్‌సి.ఈ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించి మృతుడికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలుకృషి చేసి నికార్సైన కార్యకర్త కిమ్యా నాయక్ అని, కిమ్యానాయక్‌ను కోల్పోవడం బాధకరమన్నారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలుగా ఉండి భరోసా కల్పిస్తా మన్నారు. అనంతరం మృతుడి పాడేను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మోశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**నారాయణపేట టౌన్, జనవరి1 ప్రభాతవార్త:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకోవడంతో పలువురికి గాయాలైన సంఘటన నారాయణపేట పట్టణం సమీపంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట పట్టణం సమీపంలోని పగిడిమరీ రోడ్డు సమీపంలోని మాణికేశ్వరి ఆశ్రమం దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. పగిడిమారి గ్రామానికి చెందిన మాలే వెంకటయ్య కాలు విరగగా బొంగుల బట్టిలో పనిచేసే ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. అదే మార్గంలో పగిడి మారి వెళుతున్న భారతీయ కిసాన్ నాయకుడు నాగార్జున సంఘటనను చూసి 108 కాల్ చేసి అంబులెన్స్‌లో గాయలైన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

## సివిల్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా బి.లక్ష్మణ్, రాజ్‌యాదవ్ నియమాకం

**కల్వకుర్తి, జనవరి 1 ప్రభాతవార్త:** జూనియర్ సివిల్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా దూరం లక్ష్మణ్, రాజుయాదవ్‌లు నియమితులయ్యారు. అచ్చంపేట, కల్వకుర్తి కోర్టులలో గత 25సంవత్సరాలుగా న్యాయవాదవృత్తిలో పనిచేస్తున్న బి.లక్ష్మణ్, రాజుయాదవ్‌లను జూనియర్ సివిల్ కోర్టులో ఎజిపిగా నియమించడం పట్లబార్ అసోసియేషన్ అధ్యక్షులు కే వెంకటరమణ, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ భవన్‌లో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో న్యాయవాదులు ఏ.వెంకటేశ్వరరావు, అమరేందర్, చిందం కృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, నరేందర్‌రెడ్డి, కోట్ల మల్లేష్, రామ్‌గోపాల్, జయంత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, శివకుమార్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీను, రామ కృష్ణ, అడ్వకేట్స్, క్లర్కు బాలస్వామి, సాయిలు, మగ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సీఈఓ సుంకిరెడ్డికి ఘన సన్మానం

**ఊర్కొండ, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణ టాస్క్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ కల్వకుర్తి గౌరవ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానం చేశారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధికి ప్రధానంగా కల్వకుర్తి ప్రాంత యువతలోని నైపుణ్యాలను వెలికి తీసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కలిమిచెర్ల రమేష్ కోరారు. ఈకార్యక్రమంలోలయన్స్ క్లబ్‌కల్వకుర్తికార్యదర్శిశ్రీధర్ ఉన్నారు.

## స్మృతి వనం అభివృద్ధిలో అందరు పాలు పంచుకోవాలి

**గద్వాల జనవరి 1 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని స్మృతి వనం అభివృద్ధికి పట్టణ పుర ప్రముఖులు అందరు కలిసి కృషి చేయాలని ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి టీ.లక్ష్మి అన్నారు. నూతన సంవత్సరం తొలి రోజున వాకర్ అసోసియేషన్, సినియర్ సీటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్మృతి వనంలో కేక్ కటింగ్, నృత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భీమ్సేన్ రావు, వినోదాచారి, రాజశేఖర్ రెడ్డి, సురేష్, రామకృష్ణ, రాజేందర్, రాంబాబు, రామన్‌గౌడ్, అచ్చన్నగౌడ్, బాబురెడ్డి, హన్మంతు, రాముడు, మాదవి, మంజుల, తదితరులు, నాగరర్‌దొడ్డి వెంకట్‌రాములు, ప్రభాకర్, బాల కిషన్‌రావు పాల్గొన్నారు. చిన్నారులనృత్య ప్రదర్శన పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా న్యాయ మూర్తి టీ.లక్ష్మి చిన్నారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి. లక్ష్మి నూతన సంవత్సరం కేక్ ను కట్ చేశారు.

## ఏబన్నకు ఆర్థిక సహాయం అందజేత

**గద్వాల జనవరి1 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న ఏబన్నకు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 50వేలుఆర్థిక సహాయం అందించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా,మనోపాడు మండలం పెద్ద అముదలపాడు గ్రామంలో వికలాంగుడు అయినయం. ఏబన్న గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టగా విషయం తెలుసుకున్న గ్రామస్తుడైన యంగ్ టర్క్స్ వ్యవస్థాపకుడు తరుణ్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విషయం విన్న మంత్రి వెంటనే స్పందించి ఔదార్యానికి గుర్తుగా రూ. 50,000 ఆర్థిక సహాయం పంపిణీ చేశారని తరుణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఈఆర్థిక సహాయాన్ని మండల ఎంపీడీఓ భాస్కర్ సమక్షంలో ఏబన్నకు అందజేశమని ఆయన తెలిపారు. ఈ సహాయం ద్వారా ఆయన చిన్న వ్యాపారం ప్రారంభించి, స్వయం ఉపాధిని పొందగలరనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్ రెడ్డి ఆద్వర్యంలో గ్రామ పెద్దలు రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యుగేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## తమిళనాడు బయలుదేరిన పియు హాకీ జట్టు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి1 ప్రభాతవార్త:** యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, తమిళనాడులో జరుగు ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పీ యూ హాకీ జట్టు బయలుదేరింది. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఓఎస్‌డి డా. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసమే ఆలంబనగా ఆటలో గెలవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం క్రీడాకారులను అభినందించి ట్రాక్ సూట్ అందజేసశారు. కార్యక్రమంలో పీడీ డా శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్, సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ ఇతర అధికారులు ఉన్నారు.

## అబ్దుల్ ఖాదర్ దర్గాలు ప్రత్యేక ప్రార్థనలు

**మహబూబ్‌నగర్, జనవరి 1 ప్రభాతవార్త:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అబ్దుల్ ఖాదర్ దర్గా ఉర్సు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం స్థానిక నాయకులు కౌన్సిలర్లతో కలిసి దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ హన్మంతు, పాషా, రాషాద్, అంజాద్, మునీర్, ఉమర్, సాయిబాబు, సంజీవరెడ్డి, అబ్దుల్‌హక్ దర్గా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం సంబరాలు



కొమురవెల్లిలో స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**సిద్ధిపేట, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రతి ఇంటి ముందు మహిళలు రంగురంగుల ముగ్గులతో నూనత సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముగ్గులువేసి సా వ్గగతం పలికారు. దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. జిల్లాలోని వేంకటేశ్వరాలయం షిర్డీసాయి బాబా, కోటిలింగాలు, శ్రీమహారేణుక ఎల్లమ్మ, శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి, నాచారం లక్ష్మీనర్సింహస్వామి, అనంతసాగర్ సరస్వతి దేవాల యాల్లో భక్తులు పెద్దయెత్తున పూజలు నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**నంగునూరులో..**

**నంగునూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:**
నంగునూరు మండలంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నంగునూరు రామాలయం, కళ్యాణ వేంకటేశ్వరాలయం, నల్లపోచమ్మ దేవాలయం, కోనాయపల్లి వేంకటేశ్వరాలయం, అభయాంజనేయస్వామి, ముంద్రాం షిర్డీసాయిబాబా, లక్ష్మీనర్సింహస్వామి, అక్కెనపల్లి శివారు బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయం, ఖాత ప్రసిద్ధ పురాతన శ్రీమహదేవస్వామి ఆలయం, నర్మెట్ట రామాలయంలో భక్తులు అధికసంఖ్యలో పూజలు నిర్వహించారు. నంగునూరు, గట్లమల్యాల, అక్కెనపల్లి, సిద్ధన్నపేట, బద్దిపడగ, పాలమాకుల, రాంపూర్, మగ్దుంపూర్, నర్మెట్ట, రాజగోపాల్‌పేట, వెల్కటూర్, కోనాయపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

**చిన్నకోడూరులో..**

**చిన్నకోడూరు, జనవరి 1, ప్రభాతవార్త:**
చిన్నకోడూరు మండలంలో ఘనంగా నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. మండలంలోని అనంతసాగర్ సరస్వతి క్షేత్రానికి కొత్త సంవత్సరం రోజున భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## కొమురవెల్లి ఈవోగా రామాంజనేయులు

**కొమురవెల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ నూతన ఈవోగా రామాంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. దేవాలయ ఈవోగా పనిచేసిన బాలాజీ పదవీవిరమరణ పొందడంతో నూతన ఈవోగా రామాంజనేయులు బదిలీపై వచ్చారు.

## సిఎంను విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్ధిపేట రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**
పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రఖజానాను దోచుకున్న బిఆర్ఎస్ నాయకులు నేరచరిత్రలో మొదటిస్థానంలో నిలిచారని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆరోపించారు. సిద్ధిపేట బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి యువత పక్కదారి పట్టకుండా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ కట్టడి చేస్తు న్నారని తెలిపారు. గత ప్రభుత్వపాలనలో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా లభించడంతో యువత పక్కదారి పట్టి విలువైన జీవితాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ నాయకులు సిఎంపై ఆర్థంపర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన సాగిస్తూ అన్నివర్గాలప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని విమర్శించే కనీస నైతికహక్కు సిద్ధిపేట బిఆర్ఎస్ నాయకులకు లేదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీనాయకులు మధు, గాయజుద్దీన్, సలీం, ఫయాజుద్దీన్, ఫయాజ్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:**
పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆకుల రజిత ఆలయకమిటీ ఛైర్మెన్ ఆకుల వెంకన్నలు స్వామివారికి పాలాభిషేకం, పడిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఆకుల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాల సుప్రజనవీన్‌రావుతో పాటు దేవాలయ పూజారి భానుమూర్తి, స్థానికులు సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్, బుచ్చిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు



నూతన ఆంగ్లసంవత్సర వేడుకలను జరుపుకుంటున్న వైద్యసిబ్బంది

**పుల్‌కల్, జనవరి 1, ప్రభాతవార్త:**
ఉమ్మడిపుల్‌కల్ మండలంలోని ఆయాగ్రామాల్లో నూతన ఆంగ్ల సంవత్సర (2025)వేడుకలను మంగళవారంరాత్రి ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరవేడుకలను చిన్నాపెద్ద తేడాలేకుండా ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. పుల్‌కల్‌మండలంలోని సింగూరు, పోచారం, ముద్దాయిపేట్, బస్వాపూర్ తదితర గ్రామాల్లో నూతనసంవత్సర వేడుకలను ఆనందోత్సహాలతో విందులు చేసుకుంటూ కొత్తసంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు న్యూ ఇయర్ కేక్‌లను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

**–చౌటకూరు మండలంలో...**
మండలకేంద్రమైన చౌటకూరుతోపాటు ఆయాగ్రామాల్లో యువకులు నయాసాల్ ముబారక్ అంటూ నూతన సంవత్సరాన్ని పాటలుపాడుతూ, ఆటలు ఆడుతూ ఘనంగా స్వాగతంపలికారు. మండల కేంద్రమైన చౌటకూరులోని ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో డాక్టర్ సబిత మంజీర ఫార్మసిస్టు నరసయ్య, అంజయ్య, అజామ్‌లు కేక్‌ను కట్‌చేసి న్యూ ఇయర్ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు.

# ఎదుగుదలకు మొదటి మెట్టు ప్రాథమిక పాఠశాల

**-ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బోధించాలి**
**-బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**
**-సొంతనిధులతో బోరు త్రవ్వకం**

**గుమ్మడిదల, జనవరి 1, ప్రభాతవార్త:**
విద్యార్థుల ఎదుగుదలకు మొదటి మెట్టు ప్రాథమిక పాఠశాల అని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలకేంద్రంలోని ప్రాథమికపాఠశాలలోని విద్యార్థులు నీటివసతి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఈసమస్యను పలుమార్లు అధికారులదృష్టికి తీసుకువెళ్లినా తాత్కాలిక మరమ్మతులు తప్ప, పూర్తిస్థాయిలో పరిష్కారం చూపలేకపోయారు. ఈనేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంతనిధులతో విద్యార్థుల అవసరాల నిమిత్తం బోరు త్రవ్వించారు. బుధవారం మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, యువజన సంఘాల నాయకులు, అఖిలపక్షనాయకుల సమక్షంలో నీటిబోరు త్రవ్వకం పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు మొట్టమొదటి మెట్టు ప్రాథమికపాఠశాల విద్యనే అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి సంప్రదాయాలను, క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని విజ్ఞప్తిచేశారు. భవిష్యత్తులోనూ తన ట్రస్టుద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిం



బోరు త్రవ్వకం పనులను ప్రారంభిస్తున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

చనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, సిపిసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, దేవాలయకమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, గ్రామపెద్దలు మంద బలరాంరెడ్డి, మల్లారెడ్డి, దేవేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మేకల యాదగిరి, నారాయణరెడ్డి, రాము, బండాల భాస్కర్, సూర్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, నల్తూరు యాదగిరి, ఉదయ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, జయపాల్‌రెడ్డి, ఎల్కె కృష్ణ, నవీన్‌సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రామ్‌రెడ్డి, ట్రస్టుసభ్యులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలలో సిద్ధిపేట సత్తా




పతకాల సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**
సిఎం కప్ యోగాసనా పోటీలో సిద్ధిపేట యోగా క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. హైదారాబాద్ సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు మంగళవారం నుంచి బుధవారం వరకు నిర్వహించారు. సిద్ధిపేట యోగా క్రీడాకారులు రెండు బంగారుపతకాలు, ఒక కాంస్యపతకం సాధించారు.
25జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారుల నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొని ఆర్టిస్టిక్ యోగాసన సీనియర్ మహిళలవిభాగంలో లింగంపల్లి సింధూరి బంగారుపతకం సాధించారు. అలాగే రిథమిక్ సీనియర్ మహిళల యోగా పోటీలో అకారం మనిషా బంగారుపతకాన్ని సాధించారు. ట్రెడిషనల్ యోగాసన సీనియర్ మహిళలవిభాగంలో గుంటపల్లి పూజిత కాంస్యపతకం సాధించారు. సిద్ధిపేటజిల్లా కేంద్రంలోని వ్యాసమహర్షి యోగా కేంద్రంలో వీరు సాధన చేస్తున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడాధికారి జయదేవ్, తెలంగాణ యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నందనం కృపాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాంరెడ్డి, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, ప్రధానకార్యదర్శి నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.

## భక్తజనసంద్రంగా మారిన శ్రీవిద్యాధరి క్షేత్రం

**వర్గల్, జనవరి 1, ప్రభాతవార్త:**
తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం ఆంగ్ల నూతనసంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈసందర్భంగా భక్తులు విద్యాధరి క్షేత్రంతో పాటు శ్రీలక్ష్మీగణపతి, శ్రీశనీశ్వర, శ్రీచంద్రమౌళీశ్వర, శ్రీసుబ్రహ్మణ్య, శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లుచేయగా క్షేత్ర వ్యవస్థాపక ఛైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి నేతృత్వంలో భక్తులకు మహాప్రసాదం అందజేశారు. అలాగే ఆలయానికి విచ్చేసిన భక్తులు తమచిన్నారులకు అక్షర స్వీకారం చేయించుకోవడంతో పాటు శని క్షేత్రంలో స్వామివారికి తైలాభిషేకం చేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



పాలకవర్గాన్ని సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**
మండలంలోని పొట్లపల్లి గ్రామంలోగల శ్రీస్వయంభూ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ ఛైర్మెన్ బంక చందుల ఆధ్వర్యంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు,ట్రైడర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతప్రజలు, రైతులు ఆయురారోగ్యాలతో ఉండాలని నూతన సంవత్సరంలో వారి సమస్యలన్నీ తీరాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన పాలకవర్గాన్ని ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్థులు శాలువాలతో సత్కరించి కొత్తసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సత్యసాయి సేవాసమితి అధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**కొండపాక, జనవరి 1, ప్రభాతవార్త:**
భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి అధ్వర్యంలో కుకునూరుపల్లిలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ చేతులమీదుగా బుధవారం 100మంది పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు. అంతకుముందు కుకునూరుపల్లి మండలకేంద్రంలోని భగవాన్‌సత్యసాయి భజనమండలి 21వవార్సికోత్సవం సందర్భంగా దుప్పట్లు పంపిణీచేసి స్వామివారికి అభిషేకం, రుద్రాభిషేకం, నారాయణసేవ, అన్నప్రసాదవితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నర్సింలు, బాల్‌నర్సయ్య, కిషోర్‌శర్మ, హరిబాబు, కాసం నవీన్, ఉప్పల పాండురంగం, గంగిశెట్టి పాండురంగం, గంగిశెట్టి శ్రీనివాస్, ఉప్పల రాజు, సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, జనవరి 1, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బోరంచలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న నల్లపోచమ్మను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు నాగయ్య, ప్రవీణ్‌స్వామిలు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యేవెంట కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## అనుచిత వాఖ్యలుచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి



ఎస్ఐ కాశీనాథ్‌కు వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్‌పార్టీని కించపర్చేలా మాట్లాడిన మండలపరిధిలోని అల్గోల్ గ్రామానికిచెందిన శ్రీనివాస్‌రెడ్డిపై కఠినచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నాయకులు ఎస్ఐ ఎం.కాశీనాథ్‌కు బుధవారం వినతిపత్రం అందచేశారు. వినతిపత్రం అందచేసినవారిలో మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు, మైనార్టీ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమీలాలోద్దీన్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ అక్బర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, మాజీ ఎంపిపి అధ్యక్షులు గుండారెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సునీల్, నాయకులు బి.మల్లికార్జున్, సుభాష్‌రెడ్డి, నాగిశెట్టి, జగన్మోహన్, రాజు, ఇమామ్‌పటేల్, బర్కత్, దిలీప్ పాల్గొన్నారు.

## శబరిమలైకు అయ్యప్పస్వాములు

**శివ్వంపేట, జనవరి 1, ప్రభాతవార్త:**
అయ్యప్పస్వాములు కార్తీకమాసంలో దీక్షతీసుకొని నియమనిష్ఠలతో 41 రోజులదీక్ష పూర్తిచేసుకొని శివ్వంపేట సన్నిధానం నుండి బుధవారం వామన్ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడికట్టుకొని అయ్యప్పస్వాములు శబరిమలైకు బయలుదేరారు. వీరిలో శ్రీనుగురుస్వామి, సత్యనారాయణగురుస్వామి, రాముగురుస్వామి, కుమార్‌గురుస్వామి, రాజుగురుస్వామి, యాదగిరిగురుస్వామి, రమేష్ గురుస్వామి, పేరుస్వాములు, హరి, సందీప్‌స్వామి, గదాస్వాములు, సాయిస్వామి, అజయ్‌స్వామి, గంటస్వాములు, రేవంత్‌స్వామి, ప్రవీణ్‌స్వామి, వంశీ, కత్తిస్వాములు నవీన్, సాయి, వంజరి సాయి, కన్నెస్వాములు సురేష్ బాబు, బాలాజీస్వాములు బయలుదేరారు.

# ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్‌పై అవగాహన



ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 1, ప్రభాతవార్త:**
ఔట్‌రీచ్‌లో భాగంగా, బాచుపల్లిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో నిర్వహించారు. ముఖాముఖీ, కొన్ని ప్రయోగాత్మక కార్యకలాపాలతో పాటు గీతం హైదరాబాద్ ప్రాంగణ సందర్శనను కూడా ఏర్పాటుచేశారు. విద్యార్థులకు ఆర్కిటెక్చర్ రంగంలో విలువైన అంతరదృష్టులను అందించడం, వారిలో ఉత్సుకతను పెంపొందించడం లక్ష్యంగా దీనిని నిర్వహించారు. ఆర్కిటెక్చర్ అధ్యాపకులు అభిషేక్‌కుమార్‌సింగ్, స్నిగ్ధారాయ్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో విద్యావగాహన, సృజనాత్మకస్ఫూర్తిని ప్రోత్సహించడానికి రూపొందించిన ఆకర్షణీయమైన కార్యకలాపాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. డిజైన్ సూత్రాలు, స్థిరమైన నిర్మాణపద్ధతులు, కమ్యూనిటీలను రూపొందించడంలో ఆర్కిటెక్చర్ సామాజిక పాత్రతో సహా వాస్తువిద్య, దాని అభ్యాసం వంటి ముఖ్యాంశాలను వారికి వివరించారు. ఈచొరవ విద్యార్థులకు వాస్తుశిల్పంపట్ల ఆసక్తిని రేకెత్తించడమే గాక, సమాజం, పర్యావరణంపై నిర్మాణాల గణనీయమైన ప్రభావం గురించి స్పష్టమైన అవగాహనను వారిలో కల్పించింది.

## కొమురవెల్లి స్వామిని దర్శించుకున్న భక్తులు

**కొమురవెల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామివారి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. కొత్త సంవత్సరం మొదటితేదీ కావడంతో భక్తులు, విద్యార్థులు మల్లన్న ఆలయానికి తరలివచ్చి సందడి చేశారు. సిద్ధిపేట, జనగామ, హైదరాబాదు, గజ్వేల్, కరీంనగర్, హుస్నాబాద్, కొండపాక, నంగునూర్ తదితర పట్టణాల నుంచి భక్తులు మల్లన్న ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దరి ్శంచుకున్నారు. భక్తులు స్వామివారికి అర్చన, అభిషేకాలు నిర్వహించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామిదర్శనంకోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండ తగు ఏర్పాట్లు చేశారు.

## దుప్పులు, డ్రెస్‌ల పంపిణీ

**సిద్ధిపేట అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**
సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో బుధవారం తన తండ్రి జ్ఞాపకార్థం పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు 24మందికి దుప్పులతో పాటు డ్రెస్సులు మాజీ ఉపసర్పంచ్ సంతోష్‌కుమార్‌తోకలిసి పంపిణీచేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రాములు, మాజీ ఎంపిటిసి అంకుష్‌వాలి, నాయకులు కనకమల్లయ్య, జెపి యాదవ్, గిరిప్రసాద్, మామిండ్ల రాములు, కిషన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రామాయంపేట, జనవరి 1, ప్రభాతవార్త:**
మెదక్‌జిల్లా మున్నూరుకాపు సంఘం 2025 సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ఆవిష్కరించారు. రామాయంపేట పట్టణంలోని బేడా నం.3 సంఘం నందు జిల్లా మున్నూరుకాపు సంఘం యువత అధ్యక్షులు బట్టి ఉదయ్‌కుమార్, బేడా నం.3 అధ్యక్షులు చింతల ఏసుపాల్ చేతులమీదుగా ఆవిష్కరణ జరిగినది. ఈసందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మున్నూరుకాపు సోదరులందరూ ఐకమత్యంగా ఉండి హక్కులసాధన కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం కోసం సంఘటితం కావలసిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుర్గయ్య, పూర్వ అధ్యక్షులు చింతల రాములు, మెట్టు యాదగిరి, వెలుముల శ్రీశైలం, శంకర్‌తోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగపరుచుకోవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పిఎసిఎస్ ఛైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, జనవరి 1, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న రుణాలను రైతులందరూ సద్వినియోగపరచుకోవాలని, తమసంఘం అన్నదాతల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుందని రామాయంపేట పిఎసిఎస్ ఛైర్మెన్ బాదే చంద్రం తెలిపారు. రామాయంపేటపట్టణంలో ఉన్న సహకారసంఘం కార్యాలయంలో బుధవారం నూతనసంవత్సరం (2025) క్యాలెండర్‌ను సంఘం ఛైర్మెన్ బాదే చంద్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా చంద్రం మాట్లాడుతూ తమ పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్స్ పి.సుధాకర్‌రెడ్డి, వి.లక్ష్మారెడ్డి, సిఈవో పుట్టి నర్సింలు, లద్ద నర్సింలు, సెక్రటరీ పి.శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

## హట్కర్ సమాజ్ నూతన కార్యవర్గం

**నారాయణఖేడ్‌టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:**
హట్కర్ సమాజ్ నారాయణఖేడ్‌శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సమాజం అధ్యక్షులుగా పండరినాథ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా సంజీవ్‌పాటిల్, ప్రధానకార్యదర్శిగా అనిల్‌కుమార్, సంయుక్తకార్యదర్శిగా అంబాజిరావ్‌పాటిల్, అదనపుకార్యదర్శిగా తేజరావ్, కోశాధికారిగా మనోహర్‌రావుపాటిల్, ప్రచారకార్యదర్శిగా వినోద్‌పాటిల్, ముఖ్యసలహాదారుగా మనోహర్‌పాటిల్, డైరెక్టర్లుగా లక్ష్మణ్‌రావు, సంజీవరావు, దత్తురావు, నరేశ్, పండరిపాటిల్, సోపాన్‌రావు, దశరథ్‌రావు, సుబాన్‌రావు పాటిల్, కిశోర్‌నాయక్ దేవ్‌కతె, రాందాస్, శివాజిరావ్‌పాటిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అమ్మవారి దేవాలయంలో పూజలు

**సిద్ధిపేట అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**
సిద్ధిపేట వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ అధ్యక్షులు మురంశెట్టి కుమార్ వైశ్యభవన్ శ్రీవాసవికన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హైదారాబాద్ రోడ్డులో గల గోశాలలో గోవులకు ఆహారం అందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివ కుమార్, పుల్లూరు శశాంక్, చింత రాజేంద్రప్రసాద్, చకిలం రవి, మర్యాల వీరేశం, దుర్గయ్య, శ్రీనివాస్, భాస్కర్, దామోదర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీమా చేయండి ధీమాగా ఉండండి

**–నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి**



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 1, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ ఎల్ఐసీ బీమాచేసి ధీమగా ఉండండి అని నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌లో ఎల్ఐసీ ఏజెంట్ నర్వపండరి 2025కు సంబంధించిన క్యాలెండర్‌ను నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ. శ్రీశైలం, నారాయణఖేడ్ ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ లతిఫొద్దన్‌తో కలిసి నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిఎస్పి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్సు చేయించుకోవాలని అన్నారు. భారతదేశంలో ప్రభుత్వరంగమైన ఎల్ఐసీ ముందునుంచీ ఉందన్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కమ్మరి ప్రేమ్‌కుమార్, మస్తాన్, సిబ్బంది రమేష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.